# ప్రసార మాధ్యమ విభాగం

# ప్రసార మాధ్యమం

ప్రచార సాధనాల ద్వారా వివిధ శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానంను ఫిల్మ్ షోలు,హోర్డింగ్స్, బానర్లు, ఎగ్జిబిషన్‌లు, పత్రికా ప్రకటనల ద్వారా ప్రచారము చేయుటయే ముఖ్య ఉద్దేశ్యం.

ఎక్కువ జనాభాకు సమాచారం అందించుటకు రైతులలో చాలా వరకు సేవలందించుటకు రేడియో, టీవి, పత్రికలు ఉపయోగపడుచున్నవి. ప్రతి సంవత్సరం స్వాతంత్రదినోత్సవము మరియు గణతంత్రదినోత్సవవేడుకలలో వ్యవసాయ శాఖ కార్యక్రమాలను ప్రచారం చేయుటకు రెండు శకటములు ఏర్పాటు చేయటం కూడా జరుగుతుంది.

## 1. ప్రకటనలు మరియు ప్రచారము

ప్రకటనలు మరియు ప్రచార సాధనాల విభాగం ఇటీవల శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం యొక్క వేర్వేరు అంశాలను ప్రకటనలు మరియు ప్రచార సాధనాల ద్వారా రైతులకు అందించుచున్నది. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా శీఘ్ర ప్రచార సాధనాలు, టీవిల ద్వారా ప్రచారం చేయుచున్నది.

## 2. పాడిపంటలు, వ్యవసాయానికి సంబంధించిన పుస్తకాలను ముద్రించుట:

వ్యవసాయ ఉత్పాదకతలను, లాభాలను పెంచుటకు రైతుల పొలం పనులకు సంబంధించిన సాంకేతిక సమాచారాన్ని పుస్తకాల ద్వారా, కరపత్రాల ద్వారా ప్రచారం చేయుట చాలా ముఖ్యం. వ్యవసాయశాఖ ముఖ్యంగా సమగ్ర నిర్వహణ పద్ధతులపై అనగా భూసారము, సాగు ఖర్చును తగ్గించుట, ఉత్పాదకతను పెంచుట, రైతుల పెట్టుబడి కంటె ఆదాయము ఎక్కువగా వచ్చునట్లు చూచుట మొదలగు వాటిపై శ్రద్ధ వహించుచున్నది. కావున సమగ్ర చీడ పీడల నివారణ, సమగ్ర పోషకాల నిర్వహణ, భూసార పరీక్ష, భూసారాన్ని ఎక్కువ చేయుట, పంటకోతల అనంతరం చేయవలసిన కార్యక్రమాలు మొ॥లగు అంశాలను రైతులకు పుస్తకాల ద్వారా, కరపత్రాల ద్వారా ప్రచారం చేయుటచే రైతులు నాణ్యమైన పంటలు పండించడంలో, సాగు ఖర్చును తగ్గించుటలో తగిన నిర్ణయాలను తీసుకోగలరు.

### పాడిపంటలు- మాస సంచిక




'పాడిపంటలు' అను మాస పత్రిక తెలుగులో వ్యవసాయశాఖ ప్రతీ నెల 29,689 కాపీలు అచ్చు వేయించి పంచుచున్నది. 48 పేజీలు గల ఈ పత్రిక వివిధ రంగాలలో అన్ని జిల్లాలకు సంబంధించి ఒక్కొక్క జిల్లాకు 6 పేజీల వంతున ముద్రించుచున్నది. ఈ పత్రికలో వ్యవసాయమే కాక దానికి సంబంధించిన పశు పోషణ, ఉద్యాన, పట్టుపురుగుల పెంపకము, మత్స్యపరిశ్రమ, సహకార మార్కెటింగ్ శాఖలు, నీటి పారుదల, ఎపిట్రాన్స్‌కో, ఎపి పాడిపరిశ్రమ అభివృద్ధి కార్పోరేషన్, ఎపి విత్తనాభివృద్ధి కార్పోరేషన్, ఎపి అగ్రోస్ మొ॥లగు ఇతర శాఖలకు సంబంధించిన విషయాలు కూడా ఈ పత్రికలో పొందుపరచబడినవి. శాఖల వారిగా వేర్వేరు ప్రణాళికలను గూర్చి ఆధునిక సాంకేతిక సమాచారమును, వాటి లక్ష్యాలు, ఉద్దేశ్యాలు, సూచనలు, సబ్సిడీ పద్ధతి, సలహాలు మొ॥ అన్నియు రైతులకు తెలుపబడుచున్నవి.

## పుస్తకాలు మరియు ఇతర సమాచార పత్రాల ముద్రణ

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంను రైతులకు అందించుటలో పుస్తక ప్రచురణ ముఖ్యమైన సాధనము. కరపత్రాలు, గోడపత్రికలు, చిన్నచిన్న పుస్తకములు, వ్యవసాయ శాఖ, తత్సంబంధిత శాఖల క్షేత్ర అధికారుల నుండి వచ్చిన సమాచారం, వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య శాఖల నుండి వచ్చిన సమాచారం, విశ్వవిద్యాలయాలు, CRIDA , ఇక్రిసాట్, నూనె గింజల పరిశోధనా సంచాలకులు, వరి పరిశోధనా సంచాలకులు మొ॥లగు వాటి నుండి వచ్చిన సమాచారం, పొలం పిలుస్తోంది, ప్రాథమిక సంస్థలు, రైతు సాధికార సదస్సులు, చంద్రన్న రైతు క్షేత్రములు మొ॥లగు వాటి యొక్క కార్యక్రమాల వివరాలు, కరపత్రాలు అన్ని తెలుగులో అచ్చువేసి రైతులకు అందించబడుచున్నవి.

## 3. స్వాతంత్ర్య దినోత్సవం మరియు గణతంత్రదినోత్సవంలకు సంబంధించిన శకటముల ప్రదర్శన నిర్వహణ



వ్యవసాయ శాఖలో ఇటీవల జరిగిన మార్పులు, పంటల అభివృద్ధి, సాగుబడిలో సాంకేతిక విజ్ఞానం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంను ఈ శకటముల ద్వారా ప్రదర్శిస్తారు.

## 4. వ్యవసాయ విస్తరణకు బహుళ ప్రచారము

భారత ప్రభుత్వము ప్రసారభారతి సహకారంతో వ్యవసాయ విస్తరణకై బహుళ ప్రసార మాధ్యమాన్ని రూపొందించినది.

ఈ ప్రణాళిక క్రింద ప్రస్తుతం అందుబాటులో ఉన్న దూరదర్శన్, ఆల్ఇండియా రేడియోలను ఉపయోగిస్తూ వ్యవసాయానికి సంబంధించిన సమాచారాన్ని గూర్చి, వేర్వేరు కార్యక్రమాలు రూపొందించి రైతులకు అందించుటయే దీని లక్ష్యం.

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ కార్యక్రమాలు: దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, ఎఫ్,యం (కిసాన్‌వాణి స్టేషన్లు)ల ద్వారా ప్రచారం చేయబడుచున్నది

## దూరదర్శన్

**ఈ పథకం క్రింద విజయవాడ లోని దూరదర్శన్ ప్రాంతీయ కేంద్రంను మరియు రాజమండ్రిలోని నారో క్యాస్టింగ్ స్టేషన్లు ఈ క్రింది వ్యవసాయ కార్యక్రమాలను ప్రసారం చేయుచున్నాయి.**

రాజమండ్రి క్లస్టర్ నుండి నారో కాస్టింగ్ చేసిన కిసాన్ కార్యక్రమం, విజయవాడ దూరదర్శన్ కేంద్రం సాటిలైట్ ద్వారా సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం గం. 6.30 ని. సమయమున ప్రసారం చేస్తారు.

| స్టేషన్ | కార్యక్రమం పేరు | ప్రసార సమయం | ప్రసారం చేయు రోజులు |
|---|---|---|---|
| దూరదర్శన్ ప్రాంతీయ కేంద్రము, సప్తగిరి, విజయవాడ. | పసిడి పంటలు | 5.30 PM to 6.00 PM | సోమ, బుధ మరియు శుక్ర వారములు |
| | | 5.30 PM to 6.25 PM Phone-in-Live Programme | సోమ మరియు గురువారము |
| దూరదర్శన్ నారోకాస్టింగ్ స్టేషన్ నెల్లూరు, ఒంగోలు, కావలి, | కిసాన్ | 6.30 PM to 7.00 PM | సోమవారం నుండి శుక్రవారం వరకు |
| దూరదర్శన్ నారో కాస్టింగ్ స్టేషన్, రాజమండ్రి | కిసాన్ | 6.30 PM to 7.00 PM | సోమవారంనుండి శుక్రవారం వర కు |

## ఆల్ఇండియా రేడియో (కిసాన్వాణి స్టేషన్)

వ్యవసాయ కార్యక్రమాలు సాయంత్రం 7.15 నుండి 7.45 వరకు ప్రకాశం జిల్లాలో మార్కాపురం, అనంతపురము, కర్నూలు, చిత్తూరు జిల్లా తిరుపతిలో ఉన్న నాలుగు (4) ఆల్ ఇండియా రేడియో, ఎఫ్ఎమ్ కిసాన్ వాణి స్టేషన్లు ప్రసారం చేస్తాయి. హైదరాబాదులోని ఆల్ఇండియా రేడియో ఈ కార్యక్రమాలను ఒక గంట సేపు ప్రసారం చేస్తాయి.

## మీ కోసం వెబ్సైట్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల యొక్క అర్జీలను, త్వరితగతిన పరిష్కరించుటకు "మీకోసం వెబ్సైట్ " ఏర్పాటుచేసినది. వ్యవసాయ శాఖ రాష్ట్ర లాగిన్లో వచ్చిన అర్జీలను పరిశీలించి, సంబంధిత విభాగాల నుంచి నివేదికను సేకరించి వెబ్సైట్లో పొందుపరచడమే కాకుండా, క్రింద స్థాయి అధికారులను సమన్వయ పరచి వాటిని గడువుదాటక ముందే పరిష్కరించబడును.

## 2018-19 సం॥నకు కేటాయించిన బడ్జెట్ వివరములు

(రూ. లక్షలలో)

| క్ర సంఖ్య | అంశాలు | కేటాయించిన మొత్తం |
|---|---|---|
| 1 | ప్రకటనలు (పత్రికలు, ఎలక్ట్రానిక్ మాధ్యమాలు), టెలికాస్ట్ చేయవలసిన అంశాలు, | 53.5 |
| 2 | పాడిపంటలు మాసపత్రిక అచ్చు వేయుటకు, పంపిణీ చేయుటకు ( ప్రతినెలా 29,689 కాపీలు) ప్రతినెల రూ. 2,81,719 ప్రకారం 12 నెలలకు (అనగా రూ. 281719 ×12 = 33.80 లేక 34 లక్షలు) | 81.64 |
| | ప్రదర్శనల నిర్వహణ, రాష్ట్రస్థాయి కమిటీ మీటింగులకు వచ్చు రైతు ప్రతినిధులకు టిఎ, డిఎ, ప్రతినెలా సమావేశాలకొచ్చు సాంకేతిక కార్యాచరణ బృందాలు, వ్యవసాయ విస్తరణకై ప్రచార ఆధార పథకం క్రింద త్రైమాసిక సమావేశాలకు వచ్చు రాష్ట్ర స్థాయి కమిటీలకు, వ్యవసాయ విస్తరణ, ఇతర ఖర్చులు | |
| 3 | స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవములకు సంబంధించిన శకటముల ప్రదర్శన మరియు ఇతర ఖర్చులు. | 11.465 |
| | మొత్తం | 146.605 |